పోలీస్ కవాతు



షాబాద్ మండలం నాగర్‌గూడ, షాబాద్ గ్రామాల్లో శుక్రవారం షాబాద్ పోలీస్ కవాతు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు గాను ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టామని సీఐ కాంతారెడ్డి చెప్పారు. –షాబాద్

ఆదర్శనీయుడు

బసవేశ్వరస్వామి ఆదర్శనీయుడని ఎమ్మెల్యే యాదయ్య, రాష్ట్ర హాకీ చైర్మన్ విజయకుమార్, పీసీసీ రాష్ట్ర కార్యదదర్శి మధు సూదన్‌రెడ్డి కొనియాడారు. చేవేళ్ల, షాబాద్‌ల్లో శుక్రవారం ఆయన జయంతిని జరిపారు. –చేవెళ్ల/షాబాద్



ఏరువాక



అక్షయ తృతీయ సందర్భంగా రైతులు ఏరువాక ప్రారంభిం చారు. లక్ష్మరావుగూడ, తాళ్లపల్లి, తిమ్మారెడ్డిగూడ, దైవాల గూడ, బొబ్బిలిగామ, కొమరబండ, బోనగిరిపల్లి, ఎర్రొని గూడ, అంతిరెడ్డిగూడ, లింగారెడ్డిగూడ తదితర గ్రామాల్లో శుక్రవారం వారంతా భూమి పూజ చేశారు. –షాబాద్

షాద్‌నగర్‌కు రైల్వే బ్రిడ్జి ఇవ్వండి

- పలు అభివృద్ధి పనులను మంజూరు చేయండి
- రోడ్‌షోలో సీఎంకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వినతి



షాద్‌నగర్, షాద్‌నగర్‌రూరల్: రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, షాద్‌నగర్‌రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి నిరు పేదల గుండె ధైర్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచం ద్‌రెడ్డి కోసం శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి షోలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. గత పాలకులు తెలంగాణను దోచుకు న్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. షాద్‌నగర్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి, మినీ స్టేడియం అభివృద్ధి, పీజీ కళాశాల, బీటీ రోడ్లు, ఈఎస్‌ఐ ఆస్పత్రి మంజూరు చేయాలని సీఎంను ఆయన కోరారు.

చేవెళ్ల: కాంగ్రెస్‌తోనే పేదలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రజలు తమ వైపే ఉన్నారని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, ఆయన సతీమణి సీతారెడ్డి అన్నారు. ఆయా మండలాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల.. పార్టీ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, టీజేఎస్, రైతు సంఘాలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ముడిమ్యాల నుంచి చేరికలు

చేవెళ్ల మండలం ముడిమ్యాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గుండాల నర్సింహా, రవీందర్, కటికే దుర్గేష్, శంకరయ్య కాంగ్రెస్‌లో చేరారు.

షాబాద్: మండలం మన్‌మర్రిలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి.. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

కొత్తూరులో...

కొత్తూరు: కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ఆయా పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని కొత్తూరు మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడిచర్ల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: అప్పరెడ్డిగూడకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం మొయినాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండలాధ్యక్షుడు మాణయ్య సమక్షంలో 30 మంది పార్టీ కండువా కప్పుకున్నారు.

మొయినాబాద్ రూరల్‌లో..

ఎన్కెపల్లిలో గల కాంగ్రెస్ ఎంపీ రంజిత్‌రెడ్డి ఫామ్ హౌస్‌లో ఆయన సమక్షంలో సుమారుగా 100 మంది వెంకటాపూర్ గ్రామ బీజేపీ, బీఆర్ఎస్‌ల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలి

కొందుర్గు: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల వారికి సమ న్యాయం లభిస్తుందని మైనార్టీ నాయకుడు ఫయూమ్ అన్నారు. శుక్రవారం కొందుర్గులో ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే మైనార్టీకు న్యాయం చేకూరుతుందన్నారు. వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

క్లుప్తంగా

ప్రధానికి చిత్రపటం అందజేత

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ నేతలు భారీ బహిరంగసభ నిర్వహించారు. దీనికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆధ్వర్యంలో ప్రధానికి షాద్‌నగర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కలిశారు. ప్రధానికి ఆయన చిత్రపటాన్ని అందజేశారు.

నవనీత్‌కౌర్‌పై ఫిర్యాదు

కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలే కారణం

కద్తాల్: కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ నవనీత్‌కౌర్‌పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె వ్యాఖ్యలు దేశ ప్రజలతో పాటు, పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తక్షణమే ఆమెపై కేసు నమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యర్తలు ఉన్నారు.

బీజేపీకి అపూర్వ స్పందన

పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: గ్రామాల్లో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందని రోజురోజుకు పార్టీలో చేరికలతో భారీగా ఆదరణ పెరుగుతుందని ఆపార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని దామరగిద్ద, కేసారం, మీర్జాగూడ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు నాయకులు వారి అనుచరులతో పెద్ద సంఖ్యలో బీజేపీలో వేర్వేరుగా చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్లలో బీజేపీ బలోపేతం అవుతుందని చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

పలువురి చేరికలు

చేవెళ్ల మండలం దామరగిద్దకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మిట్టలతా, పీఏసీఎస్ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, కురుమ సంఘం అధ్యక్షుడు దొడ్డి రాము, శేఖర్, వారి అనుచరులకు ఎంపీపీ ఎం. విజయలక్ష్మి రమణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కేసారానికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు శివారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజుగౌడ్, నరేందర్‌గౌడ్, నర్సింహులు, రాజశేఖర్‌రెడ్డి, గురువీర్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్‌లు వారి అనుచరులతో బీజేపీలో చేరారు. మీర్జాగూడకు చెందిన బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు అభిలాష్‌బాబు, రాజేశ్‌బాబు అశోక్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐలకు చెందిన 50 మంది బీజేపీలో చేరారు.



మొయినాబాద్‌రూరల్: బీజేపీలో చేరుతున్న నాయకులకు కండువాలు కప్పుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ చౌరస్తాలో గల పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డిలతో కలిసి విశ్వేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల/ మొయినాబాద్: బీఆర్ఎస్ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఎల్చల దత్తాత్రేయ పిలుపునిచ్చారు. మండలంలోని తంగడపల్లి, చేవెళ్లలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడారు. జ్ఞానేశ్వర్‌కు బీసీ సంఘాల జేఏసీ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలో ఎప్పుడూ రెడ్డిలకే అవకాశం వచ్చిందన్నారు. మొదటిసారిగా బీసీ నేతకు అవకాశం వచ్చిందన్నారు. ఆయా బీసీ సంఘాలను ఏకం చేసిన నాయకుడు, రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన నేత కాసానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవకాశం ఇచ్చారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, నాయకులు సురేందర్‌గౌడ్, నర్సింహాచారి, నాగరాజు, చెన్నయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మతోన్మాద శక్తులను ఓడిద్దాం

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ శక్తులకు ఓడించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం షాద్‌నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ఓట్ల కోసం మత రాజకీయాలు చేయడం సరికాదన్నారు. మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలో వస్తే దేశంలో ఇక ఎన్నికలు జరగవన్నారు. రాజ్యాంగానికి ప్రమాదమని, ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు.

ఎన్నికల సిబ్బందికి మౌలిక సదుపాయాలు

మొయినాబాద్ రూరల్ : లోక్‌సభ ఎన్నికలు ఈ నెల 13న జరగనున్నందున మండలంలోని 65 పోలింగ్ కేంద్రాల వద్ద పోలింలింగ్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని తహసీల్దార్ గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లపై మండల అధికారులతో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 65 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. ఎన్నికల సిబ్బందికి వసతి సౌకర్యం, భోజనం ఏర్పాట్లతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. మొయినాబాద్ మండలంలోని 61,048 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.